
లక్ష్మీఫిలింస్
శ్రీలక్ష్మీ ప్రొడక్షన్స్
రౌడీ రాణి

తారాగణం

రాజబాబు — విజయలలిత
సత్యనారాయణ — మధుమతి
ప్రభాకరరెడ్డి — భవాని
త్యాగరాజు — సునీత
పహిల్వాన్ కాంతారావు — జయ విజయ

రాజారెడ్డి, జయకృష్ణ, విజయచంద్రు

నృత్యాలు

జ్యోతిలక్ష్మి కిస్‌మిస్

అతిధినటులు

పద్మశ్రీ నాగయ్య, ధూళిపాళ, రావి కొండలరావు,
మిక్కిలినేని, డా॥ రమేష్, మాస్టర్ బాబు
శ్రీరంజని, బేబి శ్రీదేవి, బేబి బ్రహ్మాజీ

★

దర్శకత్వం :
K. S. R. దాస్

నిర్వహణ :
ఎ. పూర్ణచంద్రరావు

నిర్మాత :
అట్లూరి శేషగిరిరావు

'రౌడీ రాణి'

—:కథా సంగ్రహము:—

★

అనుకూలవతియైన భార్య, పద్దెనిమిదేళ్ళ కూతురు, పన్నెండేళ్ళ కొడుకు, ఆరేళ్ళ కుమార్తెగల పచ్చని సంసారం జమీందారు జగన్నాథరావుది.

ఒకనాటి రాత్రి ఆయన భార్యా - పిల్లలతో కులాసాగా భోజనం చేస్తున్న సమయంలో నలుగురు బందిపోటు దొంగలు వస్తారు. ఆత్మసంరక్షణకోసం ఆయన తుపాకి తియ్యబోతుండగా ఘోరాతిఘోరంగా చంపుతారు. ఆయన భార్యను, వయస్సువచ్చిన కుమార్తెను బలాత్కరించబోతారు. వాళ్ళు ఎదురు తిరిగేసరికి కాల్చి చంపుతారు. పన్నెండేళ్ళ పిల్లవాడు పిస్తోలు పట్టుకోబోతుండగా ప్రాణాలు తీస్తారు. బంగళాలోని డబ్బంతా దోచుకుని, యింటికి నిప్పు అంటించి, వికటాట్టహాసాలు చేస్తూ వెళ్ళిపోతారు.

వారి బారినుండి తప్పించుకున్న ఆరేళ్ళ పాప - రాణి లేత మనస్సులో ఈ అమానుషదృశ్యం ముద్రపడి పోతుంది. ఆ నలుగురు దొంగల శరీరాలమీదనున్న నాలుగు గుర్తులు - గుండెలమీద మూడాసుల పచ్చబొట్టు, గుండుమీద కాయ, దిగజారిన కన్ను, పుర్రెగొలుసు ఆమె కళ్ళల్లో నాటుకుపోతాయి. దుఃఖం, బాధ, క్షోభ ఆమె పసిహృదయంలో ప్రతీకార జ్వాలల్ని లేవదీస్తాయి.

ఆనాటినుండి రాణి - తుపాకి తాతయ్య సంరక్షణలో పెరిగి, పెద్దదవుతుంది. అతనిశిక్షణలో తుపాకి గురి, గుర్రపు

స్పార్రీ, ముఖా-ముఖీపోరాటాల్లో ప్రవీణురాలవుతుంది. ఝాన్సీ రాణి ధైర్యం, రుద్రమదేవి శౌర్యం ఆమెలో మూర్తీభవిస్తాయి. అన్ని విధాల యోగ్యురాలై - తన తల్లి దండ్రుల ఆత్మశాంతి కోసం ఆ హంతకుల్ని వేటాడ్డానికి బయలుదేరుతుంది రాణి!

నలుగురుహంతకులలో ఒకడైన భీమరాజు- ఒకక్లబ్బు నడుపుతూ, బ్యాంకులు దోచుకోడానికి ప్రయత్నిస్తాడు.

రెండోవాడు రత్తయ్య. పూర్వంలాగే బందిపోటు దొంగతనాలు చేస్తుంటాడు. పల్లెటూరి పడుచుల్ని హింసిస్తుంటాడు.

మూడోవాడు, నాగులు, దయానిధిగా మారి, ప్రజానాయకునిగా చలామణీ అవుతూ,హత్యలు,బ్లాక్ మెయిలింగ్, రైలు దోపిడీలు చేస్తుంటాడు.

నాలుగోవాడు పాపారావు కావలసినంత డబ్బుతో, కట్టుదిట్టమైన బలగంతో, రహస్య ప్రదేశంలో, అతి రహస్యమైన స్థావరంలో వుంటూ - అధునాతన పద్ధతులలో దొంగతనాలు చేస్తూ, ప్రపంచాన్నే దిగమింగడానికి ప్రయత్నిస్తుంటాడు.

దుష్ట శిక్షణకు, శిష్ట సంరక్షణకు కంకణం కట్టుకున్న రాణి ఆ హంతకుల ఆచూకీ ఎలా తెలుసుకుంటుంది?

వారి దొంగతనాలను, దోపిడీలను, అత్యాచారాలను ఎలా అరికడుతుంది?

వారిని ఎలా అంతం చేస్తుంది ?

తన తల్లిదండ్రుల ఆత్మకు ఎలా శాంతి కలిగిస్తుంది ?

ఎలా ? **ఎలా** ?? ఎలా ???

★

:: పా ట లు ::

మొదటి పాట

రచన : వేటూరి　　　　　　　　నేపథ్యం ; ఎల్. ఆర్. ఈశ్వరి

పల్లవి : ఐ....లవ్....యూ....యూ....యూ :
నిషావాలా:
హేయ్ మిస్టర్ :
ఖుషీ వేళ
కన్నుల్లో దాగున్న కైపుచూడు
గమ్మత్తు చూపిస్త మత్తు వీడు
హాడుయుడు.... ఫైన్....

చరణం1: వెచ్చగ పొంగింది వయసు
వన్నెలు చిందింది సొగసు
నీకేది కావాలో తెలుసు
సరేనంది నా మనసు....నో....నో....నో....
ఇందరిలో ఈ తొందరొద్దు
అందరిలో నువు అడగవద్దు　　　　॥ఐ లవ్॥

చరణం2: సరికొత్త అందాలు పరిచా
కౌగిలి లోగిలి తెరిచా
సరసాన లోతులు చూడు
మజాచెయ్యి ఈనాడు....యా....యా....యా....
అందంలో సవాలు చేస్తా
అందరికీ జవాబు ఇస్తా
మై నేమ్ ఈజ్ కిస్ మిస్　　　　॥ఐ లవ్॥

రెండవ పాట

రచన : వేటూరి　　　　　　　　నేపథ్యం : ఎల్. ఆర్. ఈశ్వరి

పల్లవి : ఇంతలేసి కన్నులున్న సిన్నదాన్నిరో
వింత వింత వన్నెలున్న కుర్రదాన్నిరో

చూసుకో—చేవుంటే....చూసుకో
కాసుకో....కాయ్‌రాజా కాసుకో.... ॥ఇంత॥

చరణం1: పట్టుకుంటే వాడిపోనీ పూలసెండును
దోరవయసులోవున్న.... దోసపండును
చక్కనైన చుక్క....నా
ఒళ్ళే జున్ను ముక్క.... హేయ్....
నిక్కి నిక్కి చూస్తావేం....ల....ల....లా ॥ఇంత॥

చరణం2: మీసముంటే ఏం లాభం రోసముండాలి
రోసముంటే ఆడదాన్ని లొంగదియ్యాలీ
నచ్చావు తస్స చెక్క - నీ
సేతుల్లోనా....సిక్కా....
సిక్కి సిక్కి చెయ్యిస్తా....లలల్లా.... ॥ఇంత॥

మూడవ పాట

రచన : దాశరథి నేపథ్యం : ఎల్. ఆర్. ఈశ్వరి

పల్లవి : గులాబి వున్నది నీ యెదుటే
చలాకి చిన్నది నీ కొరకే
నా వొంపులోని సొంపుచూసి చిత్తయిపోవాలి
యేమయ్యో పక్కకు రావయ్యా
రాకుంటే దక్కను పోవయ్యా ॥గులాబి॥

చరణం1: చూపుల్లో వొకవింత చురుకున్నది
పెదవుల్లో కవ్వించు పిలుపున్నది
పిడికిల్లో వొదిగెడు నడుమున్నది
నా వెంట నీవుంటె గెలుపున్నది
నాలోన ఇకలేని దేమున్నది ॥యేమయ్యో॥

చరణం2: చిగురాకులో లేని సొగసు చూడు
మొనగాణ్ణి యెదిరించు పొగరుచూడు

వొళ్ళంత పులకించు నడక చూడు
బుసకొట్టి కాటేయు వయసు చూడు
ఇన్నాళ్ళు దాచింది దోచిచూడు ॥యేమయ్యో॥

నాలుగవ పాట

రచన . శ్రీ శ్రీ నేపథ్యం సుశీల–బాలసుబ్రహ్మణ్యం

పల్లవి: ఆమె: మనదేశంలో ఉన్నారు మహానుభావులు ఒకనాడు
దేశంకోసం తమ సర్వస్వం త్యాగంచేశారు
నీతికినిలిచి భారతజాతికి ప్రాణంపోశారు
అతను: మనదేశంలో ఉన్నారు మహానుభావులుఈనాడు
స్వార్థంకోసం ప్రజలసుఖం పలహారం చేస్తారు
అవినీతికి మన భారతజాతిని ఆహుతిచేస్తారు॥మన॥
చరణం 1: ఆమె: పెద్దలమంటూ వేస్తారండి ఎన్నో వేషాలు
కోరస్: ఎన్నెన్నో వేషాలు
అతను: పేరుకోసమే చేస్తారండి ఎన్నో మోసాలు
కోరస్: ఎన్నెన్నో మోసాలు
ఆమె: చెట్టుపేరుతో కాయలమ్ముకొని పొట్టలుకొడతారు
కోరస్: మన పొట్టలు కొడతారు
ఆమె: అన్యాయాలను పెంచేవారు....
అతను: అమాయకులను ముంచేవారు ॥మన॥
చరణం 2 ఆమె: నోట్లనుపంచి ఓట్లనుగుంజి సీట్లనుపడతారు
కోరస్: పదవికై సీట్లను పడతారు
అతను; పదవులకెక్కి లంచం మెక్కి ప్రజలనుదోస్తారు
కోరస్: నిలువునా ప్రజలను దోస్తారు
ఆమె: శివ శివ అంటూ శివునిపేరుతో గొంతులుకోస్తారు
కోరస్: శివ శివా గొంతులు కోస్తారు
అతను: ముసుగుల్లోనే మొగాలుదాస్తూ
ఆమె: స్నేహంతోనే ద్రోహం చేస్తూ ॥మన॥

సాంకేతిక నిపుణులు :

కథ, మాటలు	:	విశ్వప్రసాద్
స్క్రీన్ ప్లే	:	స్వర్గీయ నాగర్ కోయిల్ పద్మనాభం
ఛాయ	:	కన్నప్ప
సంగీతం	:	సత్యం
పాటలు	:	శ్రీశ్రీ, దాశరథి, వీటూరి
ప్లేబాక్	:	సుశీల, L. R. ఈశ్వరి, S. P. బాల సుబ్రమణ్యం
కళ	:	చలం
కూర్పు	:	బాలు
నృత్యాలు	:	కె. యస్. రెడ్డి
దుస్తులు	:	నారాయణరావు
స్టంట్సు	:	మాధవన్
స్టిల్సు	:	గంగాధరరావు
పబ్లిసిటీ	:	గంగాధర్
ప్రెస్ పబ్లిసిటి	:	లక్ష్మి ఎడ్వర్ టైజర్స
అసోసియేట్ డైరెక్టర్	:	క్రిష్ణకిశోర్
అసిస్టెంట్ డైరెక్టర	:	రామమోహన్
ప్రొడక్షన్ మేనేజర్	:	దొరై
స్టుడియో	:	వాహిని
రిలీజ్ : ఆంధ్రప్రదేశ్	:	**లక్ష్మి ఫిలింస్**
మైసూరు	:	**సుధాచిత్ర**

'శ్రీ పద్మనాభ' విజయవాడ-3.